SAKSHI
21 MAY 2020
21 MAY 2020

# మద్యం అమ్మకాలకు బ్రేక్

యానాం: యానాంలో మద్యం షాపులు ఇంకా తెరుచుకోలేదు. అయితే ప్రస్తుతం ఉన్న లైసెన్స్ విధానం కాకుండా ఐఎంఎఫ్ఎల్ మద్యం షాపులకు బహిరంగ వేలం ద్వారా అధిక ఆదాయం వస్తుందని ఎల్జీ కిరణ్‌బేడీ భావిస్తూ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం 1980 నుంచి ప్రతి సంవత్సరం లైసెన్స్‌లను సంబంధిత షాపుల యాజమాన్యాలు రెన్యూవల్ చేయించుకుంటున్నాయి. లిక్కర్ వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ సీఎం నారాయణసామిని కోరారు.